# నా బాయ్‌ఫ్రెండ్

## రీతిక కథ

— చంద్ర

టాంక్ బండ్ మీద నుంచుని ఐస్‌క్రీం తింటున్నాం. కింద మురికినీళ్ళు, దూరంగా నిలువూ అడ్డం కాని కృష్ణా ఓబెరాయ్, వెనకనుంచి వెయికిల్స్ రొద. పక్కన బుద్ధూలా రమేష్ చంద్ర. మనసులో ఏముందో తెలీదు. రోజూ కలవగానే నా చీర గురించో రూపంమీదో ఏదో కామెంట్ చేసేవాడు. నా మనసు మబ్బు తునకల్లా తేలిపోయేది. ఇవాళ ముభావంగా ఉన్నాడు.

ఏదైనా ప్రోబ్లెమా? నాతో చెప్పొచ్చు కదా? ఖాళీ ఐస్‌క్రీమ్ కప్పు కింద పడేశాడు. నీళ్ళల్లో తమాషాగా కదులుతూ దూరంగా వెళ్ళి పోయింది. తన ఆలోచనలలోంచి నేనుకూడ దూరంగా వెళ్ళిపోతున్నానా? నాకు అసహనంగా ఉంది.

"ఎనీ ప్రోబ్లెమ్?"

నుదురు చిట్లించాడు. "పెద్ద సమస్యేమీ కాదూ.." అని ఊరుకున్నాడు. నేను గుచ్చిగుచ్చి అడిగితేకాని చెప్పడేమో. మళ్ళీ ప్రశ్నిద్దామా అనుకొని ఆగిపోయాను. నామీద నమ్మకం ఉంచి తను చెప్పనప్పుడు నేనెందుకు చొరవతీసుకోవాలి?

రమేష్ చంద్రతో నా పరిచయం ఆర్నెల్లనించే. నా జీవితంలో నాకు నచ్చిన, నాకు కొద్దోగొప్పో సన్నిహితమయిన ఒకేఒక మొగవాడు అతను. అలా అని తనకి తెలుసో లేదో నాకు తెలీదు. తను సాహిత్యం కళలంటే అభిరుచి ఉన్న వ్యక్తి. అందరిలా ఏదో ఒక వరవడిలో పడి కొట్టుకుపోకుండా సమాజంలోని సమస్యలకు స్పందిస్తాడు. చక్కగా విశ్లేషించి సమస్య మూలంలోకి వెళ్ళి ప్రాక్టికల్ సొల్యూషన్స్ ఆలోచిస్తాడు.

భావుకుడు కూడా. ముఖ్యంగా అందుకేనేమో నాకు నచ్చింది. చూడగానే ఆ సున్నితత్వం సౌకుమార్యం మనసుని



తాకి, ఆహ్లాదపరుస్తాయి. కాని ఆ ఆర్ద్రత వెనుక ఎంత భావపటుత్వం, కాఠిన్యం ఉన్నాయో కూడా నాకు తెలుసు.

అప్పుడెప్పుడోసారి నా చెయ్యిమీద చేయేశాడు. అదే తన మొదటి స్పర్శ. నెమ్మదిగా చెయ్యి పైకి జరుపుతూ... పొట్ట మీదికి రానిచ్చి... ఇంకా పైకి తాకుతుంటే... ఛటుక్కున చెయ్యవతలికి తోసేశా. ఆ స్పర్శకి తాకినంతమేరా నా దేహం ద్రవించి మాధుర్యమై నా గుండె లోతుల్లో ఇంకిపోయినట్లనిపించింది.

మళ్ళీ ఎప్పుడూ నన్ను తాకలేదు. కానీ ఇంకా సన్నిహితంగా ఆత్మీయంగా ఎన్నో విషయాలు నిమిషాలైపోయిన గంటల్లో మాట్లాడుకునేవాళ్ళం.

కాని ఆనాటి స్పర్శ నేనెప్పటికీ మర్చిపోలేదు. అతని చెయ్యిని తోసేయడానికి, తన స్పర్శను నిరాకరించడానికి నాకప్పుడు కొన్ని క్షణాలే పట్టింది. అయితే అప్పట్నుంచీ ఎన్నో రోజులు వారాల క్షణాలన్నీ ఆ స్పర్శామాత్రపు ఊహలలోనే కొట్టుకుపోయాయి. అనికూడా అతనికి తెలుసో లేదో మరి నాకు తెలీదు.

ఆ ఊహా డోలికలలోనే ప్రతిరాత్రి నిద్రలోకి జారిపోయేదాన్ని. తను నా మొహమంతా తడుముతున్నట్లు, నా జుట్టు నిమురుతున్నట్లు, తన చెయ్యి నా మీద వేసి... ఎక్కడెక్కడికో జరిపి... ఏమేమో తాకి... ఆ తాకిడికి నేను ప్రకంపించి... పులకించిపోతున్నట్లూ.

మా ఇంట్లో నాకప్పుడే సంబంధాలు చూస్తున్నారు. అమెరికాలో ఉండే డాక్టర్నెవర్నో—మా ఊరివాళ్ళేనట-మాట్లాడుతున్నారు. ఆరడుగుల పొడుగూ రంగటు. సంవత్సరానికి నలభై లక్షల రూపాయల పైబడే రాబడట.

నాకు మొదట్నుంచీ యీ అమెరికా కెనడాలు ఇంగ్లాండులు పోయిన డాక్టర్లు ఇంజనీర్లంటే అంత సదభిప్రాయం లేదు. వాళ్ళలో ఏదో లైఫ్‌లెస్‌నెస్--నిర్జీవత--గోచరిస్తుంది. పరాయిదేశంలో సెకండ్-రేట్ సిటిజెన్స్‌గా కేవలం డబ్బులు ఉత్పాదించే మరల్లాగా అయిపోవడంవల్ల అలా అనిపిస్తారేమో! పైపెచ్చు నాకు తెలిసిన ఇద్దరు ముగ్గురు NRIలు విడాకులు తీసుకోడంతో నాకు అమెరికా వరులంటే మరీ అయిష్టం.

నాకు చూస్తున్న సంబంధాల మాట అటుంచి, రమేష్ చంద్రతో పెరిగిన నా అనుబంధం నా జీవితానికో సరికొత్త మెరుగుపెట్టింది.

తనూ అందగాడే. మంచి ఉద్యోగంలో ఉన్నాడు. లక్షలు కాకపోయినా నన్ను సుఖపెట్టగలిగిన సంపాదన ఉంది.

> **తను నా మోహమంతా తడుము తున్నట్లు, నా జుట్టు నిమురు తున్నట్లు. తన చెయ్యి నామీద వేసి... ఎక్కడెక్కడికో జరిపి... ఏమేమోతాకి... ఆ తాకిడికి నేను ప్రకంపించి... పులకించి పోతున్నట్లూ.**

అంతకు మించి సంపూర్ణ వ్యక్తి. అమెరికా యూరపులలో పరిస్థితులగురించి వాళ్ళ సాహిత్యం గురించి అక్కడివాళ్ళతో దీటుగా మాట్లాడగలడు. ఒప్పించగలడు. తనతో జీవితం అనుదినం లైవ్‌లీ. నాకదే జీవన సాఫల్యం.

ఇక్కడో తిరకాసుంది. రమేష్‌చంద్రకి నేనంటే యిష్టమే. అయితే ఈ యిష్టం స్నేహానికే పరిమితమేమోనని నాకనుమానం.ఇంత పరిచయంలోనూ తను స్నేహానికి మించిన ప్రేమనెప్పుడూ వ్యక్తం చేయలేదు. ప్రేమ పెళ్ళిల మాటలెప్పుడూ మామధ్య రాలేదు.

"అపర్ణా?"

చాలసేపట్నుంచి మౌనంగా ఉన్నామేమో రమేష్‌చంద్ర ఒక్కసారిగా నన్ను పిలవగానే ఉలిక్కిపడ్డాను.

"ఆ, ఏంటి?" కొంచెం చిరాగ్గా అన్నాను.

"అపర్ణా, ఒక యువకుడికి ఉద్యోగరీత్యా అమెరికా వెళ్ళే అవకాశం వచ్చిందనుకో కానీ ఆ కుర్రాడు అమెరికా వెళ్ళడానికి సందేహిస్తున్నాడనుకో... ఊ... ఇక్కడ తనకున్న బాధ్యతలూ బంధాలకు దూరం కావటం గురించి ఆలోచిస్తున్నాడనుకో.."

నాకేమవుతుందో తెలీదు. గొంతులో ఏదో అడ్డంపడినట్లూ, లోపల్నించి ఏదో తెలీని ఉద్వేగం తన్నుకొస్తున్నట్లూ అయింది.

నెమ్మదిగా తేరుకొని అడిగాను. "అమెరికా వెళ్ళే అవకాశమా? అమెరికాలో ఎంత కాలం ఉండాలి?" నా గొంతు నాకే కొత్తగా ఉంది.

"మూడేళ్ళు. న్యూయార్క్‌లో. మంచి శాలరీ. అగ్రిమెంట్ అయ్యాక ఇండియా తిరిగిరాగానే ప్రామోషన్ కూడ రావచ్చు." ఉత్సాహంగా చెప్తున్నాడు తను.

నేనేం మాట్లాడలేదు.

"ఏం అపర్ణా? నీ ఉద్దేశంలో ఆ యువకుడు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని అమెరికా వెళ్ళాలా వెళ్ళకూడదా?"

**కిందనీళ్ళల్లో ఐస్‌క్రీమ్ కప్పు అలలతో తిరిగొచ్చి గోడకు కొట్టుకొని మళ్ళీ వెనక్కు పోతోంది.**

**"ఈ యువకుడు ... అతనికి ఇక్కడ ఉన్న బాధ్యతలూ అవీ ఏమిటి?" అని అడిగాను.**

"ఊ... ఆ యువకుడికి తనమీద ఆధారపడ్డ అమ్మానాన్న ఉన్నారు. ఆ వయసులో వాళ్ళని ఒంటరిగా వదిలేసి

అంతదూరం వెళ్ళాలా వొద్దా అని."

అంతేనా? అంతకుమించి బంధాలేమీ లేవా? నాతో అనుబంధమేమీ లేదా? నాకు గట్టిగా అరవాలనిపించింది. ఇంత కాలం నాతో పరిచయం తరవాత నా గురించి ఆలోచనే లేదా?

"ఆ యువకుడి అమ్మానాన్న వాళ్ళ అబ్బాయికి అంత మంచి ఛాన్స్ వచ్చినందుకు సంతోషించి వాళ్ళు కష్టపడ్డా అతను ఆ అవకాశం ఉపయోగించుకోవాలనే కోరుకుంటారేమో?" అన్నాన్నేను.

"కానీ ఈ కేసులో ఆ కుర్రాడి పేరెంట్స్ వాళ్ళ కొడుకు అమెరికా వెళ్ళకపోయినా ఫరవాలేదనీ తమ కళ్ళెదుటే ఉండాలనీ అనుకుంటున్నారు." అన్నాడు

"గోటు హెల్, మా అమ్మ చెప్పిందే నిజం. అయామ్ గోయింగ్ టూమై మామ్." అని ఆటోలో కూర్చొని "శ్రీనగర్ కాలనీ" అన్నా.

రమేష్‌చంద్ర.

నేనింక ఆపుకోలేకపోయాను. తను అమెరికా వెళ్ళడానికి సందేహించడానికి నేనేమీ కారణం కాదన్నమాట. ఈ స్నేహం సన్నిహితత్వం తరవాత తను అమెరికా వెళ్ళిపోతే నేనెంత ఒంటరిగా ఫీలవుతానో అనే ఆలోచనే తనకు తట్టలేదన్నమాట. నాకు విపరీతమయిన కోపం వచ్చింది.

"అయితే మానేయ్, మీ అమ్మ గోరుముద్దలు తింటూ నోట్లో వేలుపెట్టుకొని చొంగ కార్చుకుంటూ ఇక్కడే ఉండిపో. ఆ అమెరికా ఛాన్సేదో మరొకడు కొట్టేస్తాడు." అనేశా.

అని అక్కడినుంచి చరాచరా ఇవతలకు వచ్చేశా. "ఆటో! ఆటో!" అని ఆటోవాడ్ని పిలిచాను. రమేష్‌చంద్ర నా వెనకే పరుగెత్తుతూ వచ్చాడు.

ఆటో వచ్చింది.

"గోటు హెల్. మా అమ్మ చెప్పిందే నిజం. అయామ్ గోయింగ్ టూమై మామ్." అని ఆటోలో కూర్చొని "శ్రీనగర్ కాలనీ" అన్నా.

"అపర్ణా! అమెరికా అవకాశం వచ్చింది నాకు కాదు." అన్నాడు గట్టిగా రమేష్‌చంద్ర.

"మరెవరికి?" అన్నా నేను ఆశ్చర్యంగా.

"వినయ్ అని వారం క్రితమెప్పుడో నీకు పరిచయం చేశాను కదా." అన్నాడు.

నాకింకా అయోమయంగానే ఉంది. ఆటోవాడ్ని పంపేశాను.

"అమెరికా వెళ్ళాలా వద్దా అని నిర్ణయించుకోవాల్సింది అతని సమస్య అయితే మరి మనం ఇంతసేపు దానిగురించి ఎందుకు తలబద్దలు కొట్టుకున్నట్లు?" ఇంకా కొంచెం కోపం ధ్వనిస్తూనే ఉంది నా మాటల్లో.

"ఎందుకంటే వాడు అమెరికా వెళ్తే ఆ పోస్ట్ ఖాళీ అవుతుంది. నన్ను వాడిప్పుడున్న పోస్ట్‌లోకి ప్రామోట్ చేస్తారు. ఇప్పటిలాగా యెక్కువగా టూర్లు వెళ్ళాల్సిన అవసరం వుండదు. శాలరీ కూడ పెరుగుతుంది. ఇక్కడే స్థిరపడిపోవచ్చు. అందుకే ఆ వినయ్‌గాడికి ఎలా నచ్చచెప్పాలా అని అంత సీరియస్‌గా ఆలోచిస్తున్నా." అన్నాడు కొద్దిగా నవ్వుతూ.

అని, సడన్‌గా, "అపర్ణా, అపూ.. అయ్ లవ్ యూ!" అన్నాడు నా కళ్ళలోకి సూటిగా చూస్తూ.

సంభ్రమమో, ఆనందమో, ఉత్తేజమో అన్నీనో నన్ను ముప్పిరిగొన్నాయి.

నాకేదో ప్రపూర్ణత ప్రాప్తించినట్లూ, అన్నీ గెలుచుకున్నట్లూ, ఈ ప్రపంచమంతా నాదేనన్నట్లూ సినిమాల్లోలాగా గెంతుతూ ఎగురుతూ తేలిపోతున్నట్లుగా ఉంది.

"అటుచూడు, నీ కళ్ళల్లో ఉన్న ఎరుపంతా సూర్యుడు ఎలా చిందించాడో" అన్నాడు తను. ఎదురుగా సూర్యుడు ఎర్రటి ముద్దలాగా తన డ్యూటీ అయిపోయినట్లు దిగిపోతున్నాడు. వెనక్కి చూశా. చంద్రుడు ముస్తాబవుతున్నాడు.

రమేష్‌చంద్ర నా చెయ్యిపట్టుకున్నాడు. నెమ్మదిగా నా వీపుమీదికి పోనిచ్చాడు. ఆ చెయ్యి ఎక్కడెక్కడికి పోతుందో నాకు ముందే తెలిసినట్లుగానే ఉంది. నాకు నవ్వొచ్చింది.

"ఎందుకు నవ్వుతున్నావు?" అన్నాడు తను.

గలగలా నవ్వేశా.

"పదపోదాం. ఆనందనగర్ కాలనీ మా ఇంటికెళ్ళి మా అమ్మానాన్నతో చెప్పి అక్కడే భోంచేద్దాం. తరవాత నిన్ను మీ ఇంట్లో డ్రాప్ చేస్తా." అని నా నడుం మీద చెయ్యేశాడు రమేష్‌చంద్ర. ●

---

బేరక్స్‌లో మిలిటరీ వాళ్ళు చర్చించుకుంటున్నారు. "ఆడవాళ్ళు అందమైన దుస్తులు వేసుకోవడం మగవాళ్ళని ఆకర్షించడం కోసమా లేక ఇతర ఆడవాళ్ళ మెప్పుకోసమా?"అని.

మగవాళ్ళని ఆకర్షించడం కోసమేనని అందరూ అంగీకరించారు ఒక్కడు తప్ప.

"మగవాళ్ళని ఆకర్షించడమే వాళ్ళ ఉద్దేశం అయితే అవి అసలు అక్కర్లేదు" అన్నాడతను.